18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం | 12 అక్టోబర్ 2024 | పేజీలు 11







## కల్కి అలంకరణలో
# మలయప్పస్వామి దర్శనం

4లో




పాఠకులకు,
పత్రికా
ఏజెంట్లకు,
పాత్రికేయులకు,
సిబ్బందికి
**విజయదశమి**
**శుభాకాంక్షలు**









## జిల్లా ప్రజలకు ఎస్పీ విజయ దశమి శుభాకాంక్షలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** దేవి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీసు బందోబస్తు చేపట్టామని జిల్లా ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, అమ్మవారి ఆలయాలు, శమీ వృక్షాలున్న ప్రదేశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హెల్డ్ డివైస్ (పాపిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారన్నారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దార అంకయ్య దసరా శుభాకాంక్షలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు వైద్యులు దార అంకయ్య మండల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ జగన్మాత ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అనుగ్రహం కోసం నవరాత్రుల్లో తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయ దశమి. ఆ జగన్మాత ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మ అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## జియో ట్యాగింగ్ సేవలు శభాష్

### పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పోలీస్ కంట్రోల్ రూమ్ ఇంచార్జ్ అదనపు ఎస్పీ శ్రీమతి సౌజన్య ఆధ్వర్యంలో తిరుమలలో జియో ట్యాగింగ్ టీంలను ఏర్పాటుచేసి, చిన్నపిల్లలు వయోవృద్ధులు తప్పిపోకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు ఈదిశలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుండి శుక్రవారం సాయంత్రం వరకు జియో ట్యాగింగ్ టీం పోలీసులు 64,332 మంది పిల్లలకు, వృద్ధులకు జియో ట్యాగ్‌లను అమర్చారమని శుక్రవారం తప్పిపోయారువారు కూడా జియో ట్యాగ్‌ను ధరించి ఉన్నందున జియో-ట్యాగింగ్ టీం పోలీసులు సులభంగా తప్పిపోయిన వారిని గుర్తించి, సురక్షితంగా పోలీస్ కంట్రోల్ రూంకు తీసుకొచ్చారని ఎస్పీ తెలిపారు. జియో టాగింగ్ సేవల ద్వారా శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఇప్పటివరకు 22 మంది తప్పిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించామన్నారు. తప్పిపోయిన వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తిరుమలలో పోలీసుల పనితీరు బాగుందని, శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పిల్లల సంరక్షణార్థం పోలీసులు చేపట్టిన జియోట్యాగింగ్ సేవలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. జిల్లా ఎస్పీ, తిరుపతి, తిరుమల పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మహిషాసుర మర్దిని అలంకారంలో వైష్ణవీదేవి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** దక్షిణ భారత దేశంలోనే ఎక్కడా లేని విధముగా మండలం లోని పుదిపట్లలో వెలసిన స్వయంభు వైష్ణవి మాత దేవస్థానం లో దసరా నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు వైష్ణవి మాత మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా హోమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వినోద్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## కలవకూరులో ఇసుక రీచ్‌కు ఏర్పాట్లు చేయాలి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండలంలోని కలవకూరు స్వర్ణముఖి నది నందు ఇసుక రీచ్ ఏర్పాట్లు చేయాలని సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి ఈతమాకుల కిరణ్మయ్ యాదవ్ అధికారులను ఆదేశించారు. వారు స్థానిక తహసీల్దార్ ద్వారకానాద్ రెడ్డి,మైనింగ్ అధికారులతో కలిసి కలవకూరు స్వర్ణముఖి నదిని పరిశీలించారు.అదేవిధంగా ఇసుకను డంప్ చేయడం, రవాణ సౌకర్యం కల్పించడం తదితర విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఎడి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రావు, వీఆర్వో వంశీ కృష్ణ, మండల సర్వేయర్ పూజిత, సచివాలయ సర్వేయర్లు సూర్య నారాయణ, లక్ష్మణ్, శ్రీను తదితరులు ఉన్నారు.



# జిల్లాలో ఈ నెల 14 నుండి 16 వరకు భారీ వర్ష సూచన

### అధికారులు అప్రమత్తంగా చర్యలు చేపట్టాలి
### జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాబోయే మూడు రోజుల్లో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుండి 16 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈనేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని విపత్తు నిర్వహణ సంస్థ అలర్ట్ సందేశం మేరకు తిరుపతి జిల్లాలోని జిల్లా, డివిజన్, మునిసిపల్, మండల అధికారులు అందరూ సమన్వయంతో ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని జిల్లాలోని అందరు మండల రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్అండ్‌బి, అగ్రికల్చర్, పంచాయతీరాజ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తదితర సంబంధిత శాఖల వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బియ్యము, కందిపప్పు తదితరాలు తగినంత స్టాక్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ వారు జనరేటర్లు అందుబాటులో ఉండేలా, అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలు, పూరి గుడిసెలో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరం మేరకు పునరావాస కేంద్రాలలో తరలించేలా, పునరావాస కేంద్రాలను గుర్తించి తగిన ఏర్పాట్లు ఉండేలా చూడాలని, పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖ వారు పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే అందరు జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అన్ని స్థాయిలలో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

# ప్రతి రోజూ గరుడ సేవగా భావించి భక్తి శ్రద్ధలతో భక్తులకు సేవలందించాలి

### అధికారులకు దిశా నిర్దేశం చేసిన టీటీడీ ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** ప్రతి రోజూ గరుడ సేవగా భావించి అత్యంత భక్తి శ్రద్ధలతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. తిరుమలలోని బ్రహ్మోత్సవం సెల్‌లో శుక్రవారం ఉదయం అక్టోబరు 12న జరగనున్న చక్రస్నానం ఏర్పాట్లపై ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఏర్పాట్లపై చర్చిస్తూ, చివరి రోజు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఉద్యోగులను కోరారు. పుష్కరిణిలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత మెరుగ్గా ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. శనివారం చక్రస్నానం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానాలు ఆచరించాలని, ఆరోగ్య (పారిశుద్ధ్యం), వైద్య, విజిలెన్స్ విభాగాలు మరింత చురుగ్గా పనిచేయాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు.పుష్కరిణి సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నందున క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో పోలీసులతో సమన్వయం చేసుకొని పని చేయాలని సివిఎస్‌ఓను ఈవో ఆదేశించారు. అనంతరం అదనపు ఈవో మాట్లాడుతూ ఇంజినీరింగ్ విభాగం ఇప్పటికే పుష్కరిణి, పరిసర ప్రాంతాలలో సమాచార బోర్డులు ఏర్పాటు చేసిందని, పుష్కరిణి లోపల స్థలం పరిమితంగా ఉండడంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది మరింత జాగ్రత్తగా విధులను నిర్వహించాలని సూచించారు.పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్లు సివిఎస్‌వో శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రముఖ షూ కంపెనీ అపాచీలో దారుణ హత్య

**తడ, మేజర్‌న్యూస్:** పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళలకు రక్షణ కల్పించడంలో పరిశ్రమలు పూర్తిగా విఫలమయ్యాయి. దీనికి నిదర్శనంగా తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టులోని ప్రముఖ షూ తయారీ సంస్థ అపాచీ కంపెనీలో దారుణ హత్య చోటుచేసుకుంది. కంపెనీలో పని చేస్తున్న ఓ వివాహిత గంజి వనజా, కుమ్మరి పాలెం గ్రామం, చిట్టమూరు మండలం చెందిన మీజూరు సురేష్ అనే యువకుడు కంపెనీలో పని చేస్తున్న సమయంలో కత్తితో దాడి చేశాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువతి గంజి వనజాని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. నిందితుడిని అదుపులోకి తీసుకున్న తడ పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ ఎస్ఐ కొండప్ప నాయుడు తెలియజేశారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఈ కంపెనీలో అనేక సందర్భాల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని కంపెనీలో పనిచేస్తున్న సిబ్బంది తెలియజేశారు.




కంపెనీలో మహిళలకు భద్రత లేదని పోతున్నారు. మీడియాకు పరిశ్రమల్లో అనుమతులు కల్పించకపోవడంతో పరిశ్రమల్లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై బాహ్య ప్రపంచానికి తెలియకుండా మీడియాకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఇలాంటి పరిశ్రమల్లో మహిళలకు భద్రత కల్పించడంలో పరిశ్రమలు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎంతోమంది మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని సాటి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశ్రమల్లో మహిళలకు ఎలాంటి భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# కల్కి అలంకరణలో మలయప్ప స్వామి దర్శనం

### - అశ్వ వాహనంపై ఊరేగిన స్వామివారు

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా, బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు స్వామిపుష్కరిణిలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ధ్వజావరోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్యామలరావు







# 93 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### - రెండు కార్లు స్వాధీనం ఐదుగురు అరెస్ట్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు నెల్లూరు జిల్లా సోమశిల సమీపంలో 93 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు స్వాధీనం చేసుకుని, ఐదుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి,టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గదర్శకత్వంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి. వారికి వచ్చిన సమాచారం ద్వారా ఆర్ ఐ (ఆపరేషన్స్)కె. సురేష్ కుమార్ రెడ్డి టీమ్స్ లోని ఆర్ ఎస్ ఐలు కె. సురేష్ బాబు, టి.విష్ణు వర్ధన్ కుమార్ బృందం సోమశిల-అనంత



సాగరం మార్గం లో ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారిలో నలుగురిది తమిళనాడు తిరువన్నామలై జిల్లా, ఒకరిది పాండిచ్చేరి వాసుడుగా గుర్తించారు. వారి నుంచి 93ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వారిని టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా, ఎస్ ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శివయ్య సన్నిధిలో ఆయుధ పూజ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దక్షిణ కాశి రాహుకేతు పూజలకు నిలయమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో దసరా మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఆలయంలో ఆయుధ పూజ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏడాది పాటు స్వామి అమ్మవార్ల, పరివార దేవత మూర్తుల అలంకరణకు ఉపయోగించే వస్తువులు, స్వామి అమ్మవార్ల అభిషేకాలు నిర్వహించి వస్తువులకు వినాయక స్వామి ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ధూప దీప నైవేద్యాలతో అర్చక స్వాములు వేగమంత్రాలు పట్టిస్తూ ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ, కృష్ణారెడ్డి, ఆలయ పర్యవేక్షణ దారులు, హరి యాదవ్, సూరి గురుకుల్, అర్ధగిరి స్వామి, ప్రభాకర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో పలు విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆయుధ పూజ సందర్భంగా దుస్తులను పంపిణీ చేశారు.





# శ్రీ చండీమాతగా దర్శనమిచ్చిన చాముండేశ్వరి దేవి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిసర ప్రాంతమైన చదల గ్రామంలో వెలిసిందు చౌడేశ్వరి దేవి దుష్ట నివారిణి, కష్టసంహారిణీ సకలభయ హారిణిగా సమస్త లోకాలు కీర్తించబడే శ్రీ చండీ రూపంలో శ్రీ సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి మూలవిరాట్టు శుక్రవారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో రుత్వికులు వేద పారాయణంతోపాటు వివిధ హోమాలను నిర్వహించారు అనంతరం అమ్మవారి మూలవిరాట్ ను వివిధ ప్రాంతాల నుండితెప్పించిన వివిధ జలాలతో అభిషేకించారు. సుగంధ ద్రవ్య తైల మధుర ఫలములతో అమ్మవారికి పలుమార్లు అభిషేకం నిర్వహించారు శ్రీ చండీ హోమం లో పాల్గొనేందుకు ఆలయ పరిసర గ్రామాలనుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. దసరా బ్రహ్మోత్సవాల ఉత్సవాల నిర్వాహకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులచే హోమ ద్రవ్య సమర్పణ పూర్ణాహుతి మహా మంగళహారతి ఇచ్చారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి వారి బృందం చే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చదల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి : పుట్టు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలన్న పట్టణ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి చెందుతుందని జెమిని గ్రూపు సి . ఇ 'ఒ పుట్టు రమణమూర్తి అన్నారు అనంతరం ఆయన నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 పథకాలను ఒకటి తరువాత మరోక పథకానికి శ్రీకారం చుటు తూ ముందుకు సాగుతున్నారని అన్నారు అదేవిధంగా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే గత ప్రభుత్వంలో నిధులు కొరతతో ఆగిన పనులను కూడా భాధ్యతగా 'తీసుకుని నిధులు మంజూరు చేసి ఆ పనులను కూడా పూర్తి చేయించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కిందని అన్నారు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి ఇటు ప్రజా సంక్షేమం రెండు కళ్ళు గా చూచు కొంటూ ఎక్కడ కూడ అన నీతికి తావు లేకుండ అంతేకాకుండ అధికార పార్టీలో పొరపాటు చేసిన వారు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకుంటూ పార్టీని కాపాడు కొంటూ వస్తున్నారని అన్నారు ఇందులో భాగంగా సూళ్లూరుపేట నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జి నెలవల సుబ్రమణ్యం కొండెపాటి గంగాప్రసాద్ సహాయ సహకారాలు వీసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ సూళ్లూరుపేట నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసరించి పట్టణ గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతూ ప్రజల ముందుకు పోతున్నారని ఆయన అన్నారు.

# జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

### - విజయానికి ప్రతీక దసరా పండుగ : కలెక్టర్, జేసీ, డీఆర్ఓ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి. అదే స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ విజయాలు సాధించాలని ఆ దుర్గా దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి నిండు గా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో సిరిసంపదలతో తుల తూగాలని కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి డిఆర్ఓ బి పుల్లయ్య తెలిపారు.







కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి, డిఆర్ఓ పుల్లయ్య

# తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు

**- ఎస్ఆర్ పురం పి హెచ్ సి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ దగ్గుమళ్ల**

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం, ఎస్ఆర్ పురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆరిమాకుల పల్లెలోని పీ హెచ్ సి సెంటర్ను తనిఖీ చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకున్న పరిస్థితుల పై మండిపడ్డారు. అక్కడ వైద్యులు బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టికను, అలాగే ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అదే సమయంలో పీ.హెచ్.సి సెంటర్లో పారిశుధ్యం లోప భూయిష్టంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించే సమయంలో అక్కడ వైద్యాధికారులు, వైద్యులు విధుల్లో లేకపోవడాన్ని ప్రసాదరావు తప్పుపట్టారు. వైద్యులు, వైద్యాధికారులు తమ తీరును మార్చుకోకపోతే శాఖపరమైన చర్యలకు ఆదేశించాల్సి వస్తుందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హెచ్చరించారు. అనంతరం ఎస్ ఆర్ పురం మండలంలోని ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రాన్ని కూడా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తనిఖీ చేశారు. అక్కడ వైద్యాధికారులు, వైద్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను చిత్తూరు ఎంపి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ప్రసాదరావు సానుకూలంగా స్పందించారు. ఆసుపత్రిల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు వసతి సౌకర్యాలను కూడా కల్పించేందుకు ప్రభుత్వం ముందుంటుందని, దీన్ని వైద్య అధికారాలు సద్వినియోగం చేసి ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేయాలని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ రాజశేఖర్ నాయుడు కార్యనిర్వహణాధికారి, కమిటీ సభ్యులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎంపీ దగ్గుమళ్లకు సన్మానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు ఎస్ఆర్ పురం మండలం పర్యటనలో భాగంగా కార్వేటినగరం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోవిందరాజులు మునికృష్ణ ఘనంగా సన్మానించారు.



















## జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**- ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు. చెడు పై మంచిని సాధించిన ఈ శుభప్రదమైన విజయదశమి రోజున మీ అందరికీ సుఖశాంతులు,అష్ట ఐశ్వర్యాలు కలగాలని, మీరు కోరుకున్న ఆశయాలు సిద్ధించాలనీ, సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో పల్లెలన్నీ పచ్చగా ఉండాలని కోరుకుంటూ దుర్గామాత ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాం...మరొకసారి చిత్తూరు పార్లమెంటు ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే పాశిం



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని చిల్లకూరు ఉన్నత పాఠశాల నందు బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం ఉన్నత పాఠశాలలో వై శ్రీనివాసులు, సత్య స్వరూప్‌ల జ్ఞాపకార్థం ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను ప్రారంభించిన అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ అంతర్ జిల్లాల పోటీలు విద్యార్థుల్లో పోటీతత్వం, సృజనాత్మకత వృద్ధి చెంతుందన్నారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యం తీసుకు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాభిరెడ్డి, పిడి రమేష్ వివిద పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్ధ/లు పాల్గొన్నారు.

## గ్రామీణులకు మెరుగైన రవాణ సౌకర్యం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గూడూరు నుంచి పొదలకూరు పట్టణానికి ముడు బస్సు సర్వీసులను ప్రాంభించారు. ఈ బస్సులు గూడూరు పొదలకూరు మద్య తిరుగుతూ మార్గ మద్యంలోని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సౌకర్యంగా ఉంటాయన్నారు. ప్రజలు కూడ ఆర్టీసిన ఆదరించాలని కోరారు. బస్సులు వస్తున్న సమయంలో అటోలను ఆశ్రయిస్తే బస్సులు నష్టాలతో నడపడం కష్టమని తెలిపారు. పొదలకూరు మార్గంలోని ప్రజలు ఆర్టీసిని ఆదరించానల్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసులు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, సోమిశెట్టి చెంచురామయ్య, లీలావతి, జనార్ధన్‌రెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, గుండాల లీలావతి, ఆర్టీసి డిఎం వెంకటేశ్వర్లు, ఆర్టీసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్‌నగర్ దేవస్థానం వద్ద అన్నదానం



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** దసరా మహోత్సవంలో భాగంగా 7 వ వార్డు – అశోక్ నగర్ దేవాలయం నందు జరుగుతున్న పూజా కార్యక్రమంలో ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌కు లిక్కర్ వర్కర్స్ విరాళం



**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర లిక్కర్ వర్కర్స్ యూనియన్ పట్టణం లోని అన్నా క్యాంటిన్ 10 వేల రూపాయుల ఆర్ధికసహాయం అందించారు. శుక్రవారం మద్యాహ్నం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌ను కలసి విరాళం చెక్‌ను అందించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటిన్‌లో మౌలిక సౌకర్యాల కల్పనకు ఈ నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లిక్ర్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ఆడబిడ్డలపై ఉండే వివక్షతను, హింసను, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తారని, ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు నిర్వహించి బాలికలకు సామాజిక అంశములపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలికలలో చైతన్యం కల్పిస్తున్నాం అని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిని జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నయోమి, జిల్లా బాలల సంక్షేమ అధికారి శివ శంకర్, సోషల్ వర్కర్ దేవయాని, కౌన్సిలర్ కల్పన పాల్గొన్నారు.

**తిరుపతి మెటర్నటి హాస్పిటల్‌లో:** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుపతిలోని మెటర్నటి హాస్పిటల్ నందు గురువారం ఆడబిడ్డలు ఎవరైతే పుట్టారో వాళ్లకి నుండి బేబీ కిడ్స్ ఆడపిల్లలకి డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ఆడబిడ్డల కన్న తల్లిదండ్రులకు కూడా ఆడబిడ్డ సమాజంలో ఎలా ఉండాలి వారిని ప్రస్తుత సమాజంలో ఎలా తీర్చిదిద్దాలి. చదివించాలి. గవర్నమెంట్ ఆడపిల్లలకు ప్రవేశపెట్టిన టువంటి పథకాల గురించి పిడి జయలక్ష్మి వివరించారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శివశంకర్ అంత ర్జాతీయ బాలిక దినోత్సవం గురించి వివరిస్తూ ఆడపి ల్లలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అన్యాయా లు గురించి ఆడపిల్లల్ని వారిని తీర్చిదిద్దాలని వారికి ఏ విధంగా తల్లి దండ్రులు సపోర్ట్ ఉండాలి అనే అంశాల గురించి వివ రించారు. ఈ ప్రోగ్రాంకి పిడి జయలక్ష్మి శివ శంకర్, కౌన్సిలర్ కల్పన, సోషల్ వర్కర్ దేవి పాల్గొనడం జరిగినది.





## కాంగ్రెస్ మిత్ర ధర్మం పాటించకపోవడం వల్లే ఓటమి

**- లడ్డూ రాజకీయం తగదు - సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**



గూడూరు మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ మిత్ర ధర్మం పాటించక పోవడం వల్లే ఓటమి చెందింది తప్ప.. ఇండియా కూటమి వైఫ్యలం కాదు అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్యానాలో కాంగ్రెస్ వైఫల్యం తప్ప ఇండియా కూటమి వైఫ్యలం కాదు అని ఆయన పేర్కొన్నారు. దేశంలో మోదీ గ్రాఫ్ పడిపోతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడలతో ఓడి పోయిందని అన్ని స్థానాలు తానే గెలవాలి అన్న తాపత్రయంతో మిత్ర పక్షాలను కూడా పట్టించుకోకుండా అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం వలన కాంగ్రెస్ పార్టీ ఓడి పోయిందని పేర్కొన్నారు. జమ్మూ అండ్ కాశ్మీర్ లో ఇండియా కూటమి విజయం శుభ పరిణామం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చు పుచ్చు కొనే ధోరణి తో వ్యవహరించాలన్నారు. ఇండియా కూటమి త్వరలో జరిగే రాష్ట్రాల ఎన్నికల్లో విజయం సాధించాలంటే అన్నిపార్టీ లను కలుపుకొని పోవాలని సూచించారు. బీజేపీ తీసుకు వస్తున్న జమీలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తి కి , ప్రజా స్వామ్యానికి పెను ప్రమాదం అని తెలిపారు. ఈ జమీలి ఎన్నికలకు మద్దతుగా కూటమిలో భాగమైన సీఎం చంద్ర బాబు మద్దతు పలుకుతూ బుజాన మోస్తున్నారని ఏద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని, పేదలకు అందుబాటులో ఉచిత ఇసుకను తీసుకు రావాలని తెలిపారు. సీఎం చంద్రబాబు నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకు ఇస్తాను అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి పక్షం, అధికార పక్షం నాయకులు ఒకటి అయి మద్యంలో సిండికేట్‌గా వ్యవహరించి జేబులు నింపుకుంటున్నారన్నారు. కొత్త సీసా లో పాత సారా అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి ప్రైవేటీ కరణ చేస్తుంటే సిఎం చంద్ర బాబు ఎందుకు కినుకు వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విజ యదశమి పర్వదినాన్ని పురస్కరించు కుని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ప్రజలకు, పోలీస్ సిబ్బం దికి మీడియా మిత్రులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించి విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ పవిత్ర విజయదశమి పండుగను ప్రజ లందరూ ఆనందంతో జరుపుకోవా లని ఎస్పీ ఆకాంక్షించారు. ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తుందన్న విశ్వాసం మన సంస్కృతిలో వేదాంతం. విజయదశమి మనకు సత్యానికీ, ధర్మానికీ అండగా నిలిచే ధైర్యం కలిగించాలి అని అన్నారు.ఈ దసరా పండుగ అందరికీ కొత్త విజయాలు చేకూర్చాలని, చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. ప్రజలకు దేవి అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, అన్ని వర్గాలవారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ కోరారు.చేపట్టిన పనులన్నీ విజయవంతంగా సాగాలని, ప్రతి గడ్డు పరిస్థితిలోనూ ధైర్యంగా ముందుకు సాగుతూ, సమాజానికి సేవ చేయాలని సూచించారు.

## గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ దగ్గు మళ్ల

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని తయ్యూరు ఇలవేల్పుగా వెలసిన శ్రీ ఆరిమాని గంగమ్మ తల్లి దసరా ఉత్సవాల్లో తొమ్మిదవ రోజు సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు అమ్మవారికి పట్టు వస్త్రాలను మేళ తాళాలను నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటపతి ఆచార్యులు ఆలయ ఈవో తిమ్మారెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారికి పాత కాలార్చన హారతి శ్రీ గణపతి పూజ మహాభిషేకము శ్రీ దుర్గా దేవి హెూమము మహా మంగళహారతి ఇచ్చిన అనంతరము దర్శనం కల్పించి తీర్థపసాదలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా నాయకుడు రాజశేఖర్ నాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు జయశంకర్ నాయుడు, రుద్రయ్య నాయుడు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఉన్న యుగంధర్ ,నాయకులు గుండయ్య, సిద్దయ్య శెట్టి ధనుంజయ నాయుడు, సూరి రెడ్డి, హేమాద్రి యాదవ్, కుమార్, సాఫ్ట్వేర్ బాలు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా.. జరుపుకొనే విజయదశమి మీ అందరి జీవితాల్లో చీకట్లను పారద్రోలి వెలుగులు నింపాలని కష్టాలు తొలగి సంతోషాలు రావాలని మీరు తలపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ లోకాన్ని ఏలే శక్తి స్వరూపిణి ఆ జగన్మాత ఆశీస్సులు చిత్తూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందాలని ఆ దేవిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పెద్దిరెడ్డి జన్మదిన వేడుకల్లో బాహాబాహి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ, దాదేపల్లి లో వైకాపా నేతలు తమవంతుగా పుంగనూరు శాసన సభ్యులుపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన కార్యక్రమం జరుపుకుంటుండగా గ్రామంలో వైకాపా బ్యానర్లు కట్టారని తెలుగుదేశం నాయకులు వచ్చి వైకాపా నాయకులతో గొడవపడి వైకాపా బ్యానర్ చించివేశారని వైకాపా నాయకులు తెలియజేశారు. తెలుగుదేశం నాయకుల కథనం ప్రకారం వైకాపా కార్యకర్తలు తెలుగుదేశం పార్టికి చెందిన బ్యానర్ చించారని చెప్తున్నారు. ఈ సంఘటన నేపత్యం లో దాదేపల్లి లో ఇరుపార్టీల కార్యకర్తలు బాహాబాహీగా తలపడటం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే చౌడేపల్లి పోలీసులు, పుంగనూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నేతృత్వంలో సంఘటనా స్థలానికి చేరుకొని అల్లరి మూకలను చెదరగొట్టారు. గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేశారు.అనంతరం ఇరుపార్టి కార్యకర్తలు స్థానిక పోలీస్టేషన్ లో ఒకరి పైన ఒకరు పరస్పరం పిర్యాదులు చేసుకున్నారు.

## మహిషాసుర మర్ధినిగా బోయకొండ గంగమ్మ



**చౌడేపల్లి, మేజర్న్యూస్:** ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు అత్యంత వైభవముగా జరుగుచున్న దసరా మహోత్సవము 2024 సందర్భముగా ఎనిమిదవ రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషాసురమర్ధిని దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చినారు. ప్రమీల, అయ్యప్పన్, ముళబాగలు వారు,వాణి, నరేశ్ కుమార్, పలమనేరు వారు,లలితమ్మ. రవీంద్రనాధ శర్మ, పూలంపేట వారు,లక్ష్మి ప్రియ,గోవర్ధన్, హిందూపూర్ వారు, శృతి ,దిలీప్ చంద్ర రెడ్డి, పుంగనూరు వారు,రమాదేవి,వెంకట్రమణ రాజు, పీలేరు వారు,లక్ష్మి. గౌతమ్, మదనపల్లి వారు,భాగ్య లక్ష్మి,బాలాజి, బెంగళూరు వారు,ధనలక్ష్మి, శివకుమార్, పుంగనూరు వారు, సరస్వతి,నరసింహ మూర్తి, బెంగళూరు వారు,వనజా రెడ్డి, చిన్నప రెడ్డి, బెంగళూరు వారు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హోమము, చండీ హోమము నిర్వహించినారు.ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి జే.ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.

## మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం చిందేపల్లి శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం మహిషాసుర మర్దని అవతారంలో పార్వతి దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆ ప్రాంత ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపార్వతి సిద్దేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు పార్వతి దేవి వివిధ రూపాలలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. కావున భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరారు.

## మొండి వెంగనపల్లిలో ముందస్తుగా పల్లె పండుగ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గ్రామాల్లో అక్టోబర్ 14 నుండి 20 తేది వరకు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించాలన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శుక్రవారం వెదురుకుప్పం మండలం మొండి వెంగనపల్లి గ్రామంలో ముందస్తుగా పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమం నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు పోటుగారి గంగయ్య ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వెదురుకుప్పం మండల జనసేన యువజన అధ్యక్షుడు కావలి సతీష్, యువ నాయకులు హరినాథ్, లోకేశ్వర్‌రెడ్డి, మధు, తిరుమలయ్య, వాసు, వెంకటస్వామి పాల్గొన్నారు.



## శ్రీమహిషాసురమర్ధినిదేవి అలంకరణలో గంగమ్మ దర్శనం

**- గంగమ్మ దర్శించుకున్న సుగుణమ్మ**





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీతాతయ్యగుంట గంగమ్మ శ్రీమహిషాసురమర్ధినిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, దేవి హోమం, సహస్రనామార్చన నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తాతయ్యగుంట గంగమ్మను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా పూర్ణాహుతిలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి హార్కుల సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంత్రం అమ్మవారిని శ్రీదుర్గాదేవి అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కాగా రాత్రి ఆలయంలో అమ్మవారి ఊంజల్ సేవ వేడుకగా చేపట్టారు. అలాగే పూజలో పాల్గొన్న ఉభయదారులకు అమ్మవారి ప్రసాదం అందజేశారు. కాగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా విజయ దశమిని పురస్కరించుకొని శనివారం ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈవో ఎ.జయకుమార్ తెలిపారు. ఉదయం 10.40 గంటలకు మహా పూర్ణాహుతి, అనంతరం అమ్మవారికి శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకరణతో రాత్రి 7 గంటలకు పురవీధులలో ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సుల్లో అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

**- రవాణా శాఖ అధికారి మురళీ మోహన్**



**తిరుపతిబ్యూరో, మేజర్న్యూస్:** దసరా పండుగ సందర్భంగా ప్రైవేటు బస్సులలో అధిక చార్జీలు వసూలు చేయడాన్ని నివారించడానికి, తిరుపతి జిల్లా రవాణా శాఖాధికారి మురళీ మోహన్ ఆదేశాల ప్రకారం రవాణా శాఖాధికారులు శుక్రవారం ముమ్మరంగా బస్సులను తనిఖీలు నిర్వహించారు. దసరా పండుగ సెలవుల సందర్భంగా వాహనాల అధిక రద్దీ, రహదారి భద్రత దృష్ట్యా రవాణా శాఖ అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సంయుక్త తనిఖీలు తొమ్మిదో తారీఖు నుండి 14 తారీకు వరకు రవాణా శాఖ అధికారులు చేపట్టనున్నారు. ముఖ్యంగా హైదరబాదు, బెంగళూరు నుండి వచ్చే బస్సులను తనిఖీలు చేశారు. అనంతరం ఆల్ ఇండియా పర్మిట్, త్రైమాసిక పన్ను చెల్లించని కారణంగా తిరుపతి నుండి హైదరాబాదు వెళ్తున్న ఆరంజ్ ట్రావెల్ బస్సును స్వాధీన చేసున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మరో ఏసీ వాహనాన్ని సత్వరమే ఏర్పాటు చేసిన మోటార్ వాహనాల తనిఖీ అధికారి దామోదర్ నాయుడు పట్ల ప్రయాణికులు హర్షం వెలిబుచ్చారు. మోటార్ వాహనాల నియమ నిబంధనలను ఉల్లంఘించిన మరో 10 బస్సులపై అధికారులు అపరాధ రుసుము విధించారు. బస్సుల పై రెండు రోజుల నుండి జరుగుతున్న తనిఖీల్లో భాగంగా అపరాధ సొమ్ము , పన్ను రూపంలో వాహనదారులు 6 లక్షల రూపాయలు వరకు చెల్లించవలసి ఉందన్నారు, తనిఖీల్లో నిర్వహించిన అన్ని బస్సులలో డ్రైవర్ల పై బ్రీత్ అనలైజర్ ద్వారా శ్వాస పరీక్షలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు దామోదర్ నాయుడు, పి చంద్ర శేఖర్, స్వర్ణలత, ఆంజనేయ ప్రసాదు, మరియు ఆర్.టి.ఓ. కానిస్టేబుల్ ఈ.నరేంద్ర బాబు, రాజేష్ పాల్గొన్నారు.

## కురుగొండ్ల చేతులమీదగా నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

**వెంకటగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చేతుల మీదుగా నేడు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు.వెంకటగిరి చెన్నై, వెంకటగిరి నెల్లూరు ,వెంకటగిరి తిరుపతి, బస్సులను వెంకటగిరి ఆర్టీసీ డిపో నందు శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.ఈ నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.ఈ సర్వీస్ ఉదయం 3.15 నిమిషములకు వెంకటగిరి నుండి చెన్నై వెళుంది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల వెంకట్ తోపాటు,టిడిపి నాయకులు బీరం రాజేశ్వరరావు. పునుగోటి విశ్వనాథం,డక్కిలి మండలం టిడిపి నాయకులు ఏలేశ్వరం రామచంద్ర నాయుడు,తోట రామచంద్రయ్య ,మచ్చల వేణు భాస్కర్ రెడ్డి, తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.



## గూడూరు పరిధిలో 200 దరఖాస్తులు: సీఐ



**గూడూరు, మేజర్న్యూస్:** గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 200 దరఖాస్తులు నమోదు అయినట్లు సిఐ ఖరీమాబేగం తెలిపారు. దరఖాస్తు గడువు శుక్రవారం సాయంత్రం 7 గంటలకు ముగిసిన అనంతరం ప్రకటన విడుదల చేశారు. గూడూరు పరిధిలోని గూడూరు, చిల్లకూరు పరిధిలోని 18 షాపులకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. గూడూరు పురపాలక సంఘం పరిధలో 12 దుకాణాలకు 146 దరఖాస్తులు, చిల్లకూరులోని 6 దుకాణాలకు 54 దరఖాస్తులు దాఖలైనట్లు పేర్కొన్నారు. మద్యం దుకాణాలకు దాఖలైన దరఖాస్తుల ద్వార ప్రభుత్వానికి 4 కోట్ల రూపాయలు వచ్చినట్లు పేర్కొన్నారు. 14వ తేదిన లాటరీ విధానంలో దుకాణాలు ఖరారు చేయడం జరుగుతుందని 16 నుంచి దుకాణాలు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.

## ధర్మాన్ని ఆచరించండి-ఎమ్మెల్యే థామస్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరించాలని ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ కోరారు. శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యం ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందన్న విషయాన్ని విజయదశమి గుర్తు చేస్తుందన్నారు. విజయదశమి సందర్భంగా నియోజకవర్గ ప్రజలుకు అష్ట ఐశ్వర్యాలు, సుఖశాంతులు కలగాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

**చిల్లకూరు, మేజర్న్యూస్:** మండల పరిధిలోని తూర్పుకనుపూరు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయడిన దాసరి మనీత మృతి చెందినట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. రెండు రోజుల క్రితం భర్తతో కలసి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం తోటపల్లిగూడూరు మండలం వెంకనపాళెం వెళుతుండగా వూగ నయంత్రిక వద్ద అదుపు తప్పి వామనంపై నుంచి పడి పోయినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఆమెను నెల్లూరు నారాయణ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. మృత దేహాన్ని పంచనామ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## రాజులకండ్రిగలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ తిరుపతి వారిచే రాజుల కండ్రిగ గ్రామ ప్రాథమిక పాఠశాలలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మడిబాక, ఎండి పుత్తూరు, సదాశివపురం, కందాడు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు. కేశవ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు రాజేష్ మార్కెటింగ్, ప్రియా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ శిబిరంలో దాదాపు 70 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. సోమవారం శుక్లం పదిమందికి ఆపరేషన్లు చేసి పంపుతామని వైద్యులు తెలిపారు.



# వేడుకగా దేవదేవుని రథోత్సవం





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన శుక్రవారం ఉదయం 7గంటలకు ఉభయదేవేరులతో కూడిన మలయప్పస్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్ప స్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీథులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవింద నామ స్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైనది. "రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే" అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీథులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు.రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పనతో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీథులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో – స్థూల శరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం. వాహన సేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జెఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.
















## పెద్దిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపిన వైసిపి శ్రేణులు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గం పలమనేరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు శుక్రవారం పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకట్ గౌడ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరిపేమన్నారు వైసీపీ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోనే పెద్దాయన అని పిలవబడే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు ఘనంగా జరిపామన్నారు. జిల్లాలో వైసీపీ పార్టీకి దిశా నిర్దేశంగా ఉన్నటువంటి ఆయన రాజకీయంగా మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండే సుధా, మున్సిపల్ వైస్ చైర్మన్ రవి, ఎస్ కె ఎస్ జాఫర్, శ్యామ్ సుందర్, కమల్, కోదండ రామయ్య, శ్యామ్, షరీఫ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మద్యం షాపులకు 278 దరఖాస్తులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాలుగు మండలాలకు సంబంధించి 278 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ శిరీష దేవి తెలిపారు. కార్వేటి నగరం మూడు మద్యం షాపులకు, ఎస్ఆర్ పురం రెండు మద్యం షాపులు, వెదురు కుప్పం మండలానికి రెండు మద్యం షాపులు, పాల సముద్రం మండలం ఒక మద్యం షాపు మంజూరు అయిందని దీనికి 278 దరఖాస్తులు వచ్చిందన్నారు. దీనికి సంబంధించి ఈనెల 14న చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ కళ్యాణ మండపంలో డిప్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ 14వ తేదీ ఉదయం 8:30 గంటలకు హాజరు కావాలన్నారు. వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించారన్నారు.

## పెద్దిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు - వైసిపి నేతలు బుల్లెట్ మున్న



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైసీపీ నేతలు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి మాజీ సభ్యులు బుల్లెట్ జయశ్యామ్. మున్నా రాయల్‌లు శుక్రవారం తిరుపతిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మాజీ మంత్రి వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి జన్మదిన సందర్భంగా ఎంపీపీ లతా బాలాజీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానము మరియు పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయర్మ ఉప సర్పంచ్ శాంతి, శేషాద్రి , వైయస్సార్ పార్టీ నాయకులు గోపి,రత్నం రెడ్డి, నాగేంద్ర, గోవిందరాజులు, పవన్, సాయి, ధన శేఖర్ పాల్గొన్నారు.




# సంస్కృతిక జానపద కళమ్మ తల్లి ముద్దుబిడ్డ కృష్ణదాస్‌కు ఘన సత్కారం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** జానపద పండరి భజన 6000 వేల మందికి పైగా శిష్యులను తీర్చి 200 పైగా అగ్నిగుండాలను ఏర్పాటుచేసి తద్వారా భక్తి భావనను చాటుతూ పలువురికి ఆదర్శప్రాయుడిగా, ప్రభుత్వం చే మనలని పొంది ఎన్నో అవార్డులను అందుకున్న గురువు టీవీ.కృష్ణదాసును శుక్రవారం గూడూరు ప్రజా అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో పండరి భజన గురువు శ్రీ తమ్మిశెట్టి వెంకట కృష్ణ దాసు 60వ జన్మదిన వేడుకలు అత్యంత అద్భుతంగా శిష్య బృందం జానపద కళావేదిక, వారి మిత్రబృందం ఘనంగా వెంకటకృష్ణ దాసు ని శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి కేక్ కట్ చేయించి 60 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు దగ్గోలు సురేంద్రబాబు మాట్లాడుతూ కల్లమ్మ తల్లి ముద్దు బిడ్డలైన సాంస్కృతిక జాతీయ జానపద కళాకారులు భారతదేశానికి వెన్నెముక లాంటివారు మన పూర్వీకులచే వస్తున్న జానపద కళ కారులను ఇప్పుడు కూడా కృష్ణదాసు అదే బాటలో నడుస్తూ జానపద కళాకారులకు ఎంతో ప్రాధాన్యత ఉంది అంటూ పండరి భజన కోలాటాలు , హిందూ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాను ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఏకైక పండరి భజన గురువు శ్రీ టీవీ కృష్ణదాసు అని ఆయన పేర్కొన్నారు. జానపద కళావేదిక ప్రధాన కార్యదర్శి వి చక్రపాణి మాట్లాడుతూ సాంస్కృతిక జానపద, పండరి భజన కళల్ని ఈ తరం యువతని ఆకట్టుకునేలా, యువతి యువకులను పండరి భజనలు జానపద కళాకారులుగా 6000 మందికి పైగా తీర్చిదిద్దిన పండరి భజన గురువు శ్రీ తమ్మిశెట్టి వెంకట కృష్ణ దాసు ఎన్నో పురస్కారాల్లో పాల్గొని అవార్డులు అందుకుని ఎందరికో ఆదర్శంగా కళమ్మ తల్లి జానపద కళల్ని యువతలోకి తీసుకెళ్తూ మన హిందూ సాంప్రదాయానికి ఎంతగానో ప్రధానంగా ఉంది అంటూ వారి శిష్యుల్లో చాలామందిని



గురువుల్ని చేసి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వర్తించి మరెన్నో హిందూ సాంప్రదాయ దేవాలయ కార్యక్రమాల్లో కూడా పాల్గొని వారి శిష్యులు కూడా వారిలాగే పాల్గొన్న ప్రతి కార్యక్రమాల్లో గౌరవస్థాయి ఎన్నో అవార్డులు అందుకుంటున్నారు ఇక ముందు అందుకుంటారు ఇంతటి మహాభాగ్యాన్ని ఆ శిష్యులకు అందించిన మా పండరి భజన సాంస్కృతిక జానపద కళాకారులందరికి ఆప్తులైన శ్రీ టీవీ కృష్ణ దాస్ కి హృదయపూర్వకంగా 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేసి ఎన్నో పురస్కారాలు అందుకోవాలని వారికి వారి కుటుంబ సభ్యులు ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానపద కళావేదిక గౌరవ అధ్యక్షులు కే. ఆనంద్ రావు.కోశాధికారి టి. సీనయ్య,అచ్చాల గురువు దర్శి గుంట రాదయ్య , కనుపూరు రాజా,పండరి భజన గురువులు సీనయ్య , వెంకటేష్, మస్తానయ్య, రమణయ్య, మహిళా జానపద గురువులు, కళాకారులు, ప్రజా అభ్యుదయ సేవాసమితి ఉపాధ్యక్షులు చందు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలపై నిఘా కరువైన ఎక్సైజ్ శాఖ!

## - ప్రైవేటు వ్యక్తులతో అమ్మకాలు



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మద్యం పాలసీ సెప్టెంబర్ 30తో ముగియడంతో నూతన మద్యం పాలసీ అమల్లోకి వచ్చే లోగా మద్యం దుకాణాలను తాత్కాలికంగా ప్రైవేటు వ్యక్తుల చేత ప్రభుత్వం అమ్మకాలను సాగిస్తున్నారు. మూడేసి షాపులకు ఒక్కో ఎక్సైజ్ సిబ్బంది పర్యవేక్షణలో అమ్మకాలు సాగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో గూడూరు పట్టణంలో ఉన్న మద్యం దుకాణాల్లో పనిచేసే తాత్కాలిక ప్రైవేట్ ఉద్యోగులు ఇష్టారాజ్యంగా బాటిల్ కో ఒక రేటు నిర్ణయించి అమ్మకాలు సాగిస్తూ దొరికినంత దోచెయ్ అన్న చందాన వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. మద్యం దుకాణాలపై మొన్నటి వరకు స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో పర్యవేక్షణలో ప్రభుత్వ మద్యం షాపుల్లో అమ్మకాలు జరుగుతూ వచ్చాయి. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వ్యవస్థను రద్దుచేసి ఎక్సైజ్ శాఖలో విలీనం చేశారు. నూతన పాలసీ ప్రకారం ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణలో మద్యం షాపులు అమ్మకాలు సాగించేందుకు చట్టం చేశారు. అయితే రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ పాలసీ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా అదే అదునుగా భావించి మద్యం షాపులో అమ్మకాలు సాగించే తాత్కాలిక ఉద్యోగులు మద్యం సీసాలపై ఇష్టారాజ్యంగా ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా వసూలు చేస్తూ జేబులు నింపుకుంటు న్నారనే మద్యం ప్రియులు చర్చించుకుంటున్నారు. గూడూరు రెండో పట్టణంలోని సి వి జి వైన్ షాపులో అమ్మకం దారులు మద్యం సీసాలు మూతలు తీసి నీళ్లు కలుపుతున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒక్కో బాటిల్పై రూ.20 నుంచి రూ.30 పెచ్చుపెట్టి అమ్మకాలు లలో జరుపుతున్నారు. రూ.120కు క్వార్టర్ బాటిల్ విక్రయించాల్సి ఉండగా, 150 రూపాయల వరకు నిమ్మ అమ్ముతున్నారు. ఫుల్ బాటిల్పై రూ.50 నుంచి రూ.70 వేకు పెచ్చుపెట్టి వసూలు చేస్తున్నారు. దీనికితోడు వచ్చిన సరుకు మొత్తంలో కొంత భాగాన్ని దొడ్డిదారిన బెల్టుషాపులకు తరలిస్తున్నారని తెలుస్తుంది. మందుబాబులు రేటు విషయమై ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం లేదు. వ్యసనానికి లోను కావడంతో విధి లేక అధిక ధరలకు మద్యం కొనుగోలు చేసి తాగుతున్నారు. ఇదిలావుంటే ఎక్సైజ్ అధికారులు గత కొంతకాలంగా ప్రైవేటు మద్యం షాపుల టెండర్ల హడావిడిలో ఉండటంతో ఈ ప్రభుత్వ షాపులపై పర్యవేక్షణ లోపించింది. దీంతో యథేచ్ఛగా వీరి ఆటలు సాగుతున్నాయి. మొత్తంమీద దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందాన ప్రభుత్వ మద్యం షాపుల్లో అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. కొత్తగా ప్రైవేటు మద్యం షాపులు వచ్చే వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందేమో మద్యం ప్రియులు చర్చించుకుంటున్నారు..

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిద్ధేశ్వరస్వామి దేవస్థానం స్థల పురాణం

## - దేవస్థానం విశిష్టతలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం చాలా మహిమన్వితమైన విశిష్టత కలిగిన శివాలయం. ఎంతటి వైశిష్ట్యమంటే, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి వాయు లింగేశ్వరుని ఆలయం నిర్మాణం కోసం ఈ గ్రామం నుండి సిద్దేశ్వర స్వామిని మొదటగా పూజించుకొని నడుచుకుంటూ వెళ్లి శ్రీకాళహస్తి ఆలయం నిర్మాణంలో పాల్గొనేవారు. వారి శ్రమకు తగిన ఫలితముగా స్వర్ణముఖిలో వారికి స్వర్ణకాసులు సిద్ధించేవని, అందుకే ఈ స్వామిని సిద్దేశ్వర స్వామి అని పిలిచేవారని పూర్వికులు చెబుతున్నారు. ఈ దేవాలయంలో నిత్యం అభిషేకాలతో అలారారుతున్న ఈ శివ లింగం ఋషులచే ప్రతి ష్టించ బడినది. స్వామి శ్వేతలింగ రూపుడై బ్రహ్మ సూత్రము కలిగి ఉండుట దీని ప్రత్యేకత. తెల్లటి శిలతో శ్వేత రూపంలో దర్శనమిచ్చే ఈ శివలిం గాన్ని పోలిన శివలింగములు ఒకటి తమిళ నాడు రాష్ట్రంలో జంబుకేశ్వర ఆలయంలో. రెండ వది నాగలాపురం దగ్గరున్న రామతీర్థము శివాల యంలో. మూడవది తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లాలో కృష్ణానది ఒడ్డున వున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉన్నట్టుగా గుర్తింపబడ్డాయి. అంతే కాకుం డా ఇక్కడ ఉన్న దేవతామూర్తులు విగ్రహాలు ఆధారంగా ఇది అతి పురాతన దేవాలయంగా గుర్తించవచ్చు. ఈ ఆలయం శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం సమకా లీనం అని కూడా చెప్పవచ్చు. అంతే కాకుండా శ్రీకా ళహస్తి ఆలయం గర్భగుడికి అభిముఖంగా ఉండుట ఈ శివాలయ ప్రతేకృతగా చెప్పబడును. పూర్వం గుప్త నిధులు కొరకు అన్వేషణలో కొందరు దుండగులు ఈ శివాల యాన్ని తవ్వి నేలమట్టం చేసి విగ్రహాలను కొంత నిధులను అపహరించినట్లు పూర్వి కులు తెలియజేశారు. కొన్నాళ్ళ క్రితం కూడా శిధిలావస్థలో వున్న ఈ ఆలయం ప్రదేశంలో భూమి లోపల గుప్తని ధులు ఇంకా ఉన్నవని గుర్తించిన మరికొంత మంది దుండగులు వెలికి తీయుటకు అర్ధరాత్రివేళ ప్రయత్నించగా వారు విగ్రహములు తొలగించి నప్పుడు వచ్చిన శబ్దాలకు గ్రామ ప్రజలు మేలుకోవడంతో అది చూసి వారు పారిపోవడం జరిగింది. ఆ సంఘ టనతో ఆలయాన్ని పునరుద్ధరించాలన్న సంకల్పము చిందే పల్లి గ్రామ ప్రజలకు కలిగినది. అందరి సమిష్టి కృషితో ఈ సిద్దేశ్వర ఆలయం పునరుద్ధరించ బడింది.



ఇప్పటికి కూడా స్వామివారి స్వయంభు శివలింగం భూమి లోపల ఉన్నదని భక్తులు విశ్వాసం. ఇచ్చట ప్రత్యేక రూపంలో దాక్షాయణి అమ్మవారు వెలసియున్నారు. అమ్మవారి ఒడిలో ఇరు వైపులా ఆమె తల్లితండ్రులైన ప్రసూతి, దక్షుడు కూర్చొని ఉంటారు. ఇలాంటి అమ్మవారి రూపము ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో మరెక్కడా లేదని ఖచ్చితముగా చెప్పవచ్చు. శ్రీ పార్వతిదేవి కూడా ఈ గుడిలో వెలసియున్నారు. సిద్ధి వినాయకుడు, బాలసుబ్రహ్మణ్య స్వామి, వీరభద్ర స్వామి, కాలభైరవుడు, సూర్య-చంద్రులు, నాగదేవత, నవగ్రహాలు చండికేశ్వరులు వెలిసి ఉన్నారు. ఒకే ప్రాంగణంలో ఇంతమంది దేవతా మూర్తులు వెలసి ఉండడము ఈ ఆలయం యొక్క మరో ప్రత్యేకత. ఈ గుడిలో రాత్రివేళ ఓంకార శబ్దం వినబడుతుంది అని రాత్రుళ్ళు మొక్కు కొరకు నిద్రించే భక్తులు చెబుతుంటారు. ఒకప్పుడు స్వామి జ్యోతి స్వరూపంలో రాత్రివేళ వచ్చి చిద్విలాసంగా చిందేసేవారని అందుకే ఈ గ్రామానికి చిందేపల్లి అని నామకరణం జరిగిందని, అలాగే రాత్రివేళలో స్వామిని దర్శించుటకు శ్వేతనాగు వచ్చి శివలింగం చుట్టూ ప్రదక్షిణ చేసుకొని పిదప తూర్పు దిక్కుగా వెళ్లి అంతర్లీనం అయ్యేదని పూర్వికులు చెప్పేవారు. స్వామితో పాటున్న పరివార దేవతలు ఆయన దర్శనంకు వచ్చేవారని, ఆ సమయానికి గ్రామములో పశుపక్ష్యాదులు శబ్దం చేసేవని కూడా చెప్పేవారు. ఈ ఆలయ ప్రాంగణం నిత్యం ప్రశాంతముగా ఉంటుంది. అందుకే ఇది ధ్యానంకు అనువైన ప్రదేశం అని ఇక్కడికి వచ్చే భక్తుల ప్రగాఢ విశ్వాసం. వినాయకుడు క్షేత్రపాలకుడుగా వున్న ఈ ఆలయంలో ధ్యానం చేసిన వారికి, నిద్ర చేసిన వారికి సకల రుగ్మతలు నశించునని, వివాహమైన వారికి సంతానప్రాప్తి కలుగునని భక్తుల అపారమైన నమ్మకం. శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి అనుగ్రహంతో బాలాలయ ప్రతిష్ట 09.02.2014 ఆదివారం ఉదయం 9.36 ని.ల.కు జరిగినది. ఆలయ నిర్మాణముకు శంకుస్థాపన 16.02.2014, ఆదివారం ఉదయం 9.48 ని.ల.కు జరిగింది. ఆలయ మహాకుంభాభిషేకము 05.07.2018 గురువారం ఉదయం 9.48 ని.ల.కు వేదపండితులు, పీఠాధిపతులు. వేలాది మంది భక్తులు సమక్షంలో జయప్రదంగా జరిగింది. ఈ ఆలయంలో ప్రతి సోమవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, పూజలు, ప్రతి పౌర్ణమికి సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతములు, దుర్గా నవరాత్రులు, శివరాత్రి మహెూత్సవాలు వైభవోపేతంగా జరుగును. అందులో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచనాలు. సాంస్కృతిక కార్యక్రమాలు, అన్న దానాలు ఘనంగా నిర్వహించబడు ఉన్నాయి.

## పెద్దిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకుతోట రాజేష్ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శు క్రవారం తిరుపతిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ సీనియర్ నాయకులు బిరేంద్ర వర్మ, భాను ప్రకాష్ రెడ్డి, చందు, శివ శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

## ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అభీష్టద మృత్యుంజయ స్వామి, ఆంజనేయస్వామి, పందిళ్ళపల్లి వినాయక స్వామి గుడులలో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. బస్టాండ్ వద్ద భారీకేక్‌ను కట్ చేసి పెద్దిరెడ్డి 73 వ జన్మదినాన్ని పండుగ వాతావరణంలా జరుపుకున్నారు. అనంతరం చౌడేపల్లి బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి నడింపల్లి దామోదర్ రాజు,మాజీ యం.పి.పి. కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ, వైస్.యం.పి.పి. సుధాకర్ రెడ్డి, నరసింహాయాదవ్, శంషీర్, భరత్ వరుణ్, అల్తాఫ్, షఫీ, ఓదులపేట సుబ్రమణ్యం, రవిచంద్రారెడ్డి, దుర్గసముద్రం చెంగారెడ్డి, హరీష్ రాయల్, కళ్యాణ్ భరత్,మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, శెట్టిపేట సర్పంచ్ ఓబుల్ రెడ్డి, యల్లకుంట్ల సర్పంచ్ రఘురామి రెడ్డి, లద్దిగం సర్పంచ్ కృష్ణారెడ్డి, యం.పి.టి.సి శ్రీరాములు,శెట్టిపేట శంకర, నందగోపాల్, చారాల రవికుమార్, జంగాలపల్లి రమణ,పద్మనాభ రెడ్డి, నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పెది రెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**వి.కోట, మేజర్ న్యూస్:** పట్టణంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి ప్రస్తుతం పుంగనూరు శాసన సభ్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి 72 వ జన్మదినం వేడుకలు



ఘనంగా నిర్వహించారు. టపాకాయలు పేల్చి,భారీ కేకు కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించి పెద్దిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు మాట్లాడుతూ వి.కోట మండలానికి నిధులు వరద పారించిన ఘనత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి దక్కుతుందని కొనియాడారు. అదేవిధంగా వి.కోట మండలంలో అనేక అభివృద్ధి పనులు నోచుకోవడానికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. అనంతరం అధికారం లేదని ఎవరు భయపడవలసిన పనిలేదని ఎవరికి ఏ ఆపద వచ్చినా జిల్లాలో పెద్దదిక్కైనా పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారని అదేవిధంగా వి.కోట మండలంలో ఎల్లవేళలా మీకు అందుబాటులో మేము ఉంటానని ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా ముందుండి నాయొక్క సహాయ సహకారాలు ఉంటాయని ఎవరు భయపడాల్సిన పనిలేదని కార్యకర్తలకి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీకాళహస్తిలో పెద్దిరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు

**– శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం తిరుపతి వారి నివాసంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కలిసి జన్మ దినం శుభాకాంక్షలు తెలిపారు.



## "జిల్లా రచయితల సంఘం" నూతన కమిటీ ఎంపిక

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** "తిరుపతి జిల్లా రచయితల సంఘం" నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ అధ్యక్షుడు డా: సాకం నాగరాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన కమిటీ వివరాలను వెల్లడించారు. ఇందులో రచయితల సంఘం అధ్యక్షుడిగా డా: సాకం నాగరాజు,కార్యదర్శిగా డా: మన్నవ గంగాధర ప్రసాద్,గౌరవ అధ్యక్షుడిగా ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు,కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తోట వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఏనుగు అంకమ నాయుడు లను ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 20 మండలాలు,నెల్లూరు జిల్లాలోని 14 మండలాలతో కలిపి 34 మండలాలతో కొత్తగా తిరుపతి జిల్లా ఏర్పడిందని అన్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాకు సంబంధించి కవులు రచయితలతో తాజాగా జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంఘంలో సభ్యులుగా చేరడానికి డిసెంబర్ 20వ తేదీలోగా సభ్యత్వ రుసుం 1116 రూ:లు చెల్లించాలని తెలిపారు. విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఉంది కాబట్టి..జిల్లా రచయితల సంఘం ప్రధానంగా బాల సాహిత్యానికి సంబంధించిన పుస్తక ప్రచురణలను చేపట్టనుందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి కథ-కవిత వంటి ప్రక్రియలకు సంబంధించి శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. డాక్టర్ కేశవరెడ్డి,కొలువకొలను సదానంద,కె.సభా,శంకరంబాడి సుందరాచారి వంటి ప్రముఖ రచయితల రచనలను పాఠకులకు అందుబాటులోకి తెస్తామన్నారు. జిల్లా రచయితల సంఘం కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఫేస్ బుక్,యూట్యూబ్ ఛానల్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రసారం చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా ఎంపిక చేసిన ముగ్గురు జిల్లా రచయితలకు పురస్కారాలు ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. సమావేశంలో "జిల్లా రచయితల సంఘం"కు చెందిన రచయితలు యువశ్రీ మురళి,పేరూరు బాలసుబ్రమణ్యాం తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధుని సేవలో పలువురు ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయికుటుంబ సమేతంగా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఐఓసిఎల్ ఛైర్మన్ సతీష్ కుమార్, శ్రీ కాళహస్తీశ్వర్ దేవస్థానం ఈవో చంద్రశేఖర్ అజాద్, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ వంటి పలువురు ప్రముఖులు శుక్రవారం ఉదయం దర్శనం చేసుకున్నారు. తరువాత స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికీ ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ఈఓ పట్టేం గురుప్రసాద్, అర్చకులు, వేదపండితులు, ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులుచే అశ్వరచన చేసిన అనంతరం ఆలయ ఈవో చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓ రవీంద్రబాబు, సూపర్ డెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి, కాణిపాకం ఎస్సై ధరనిదర్ ఐరాలమండల రెవెన్యూ శాఖా సిబ్బంది, చిత్తూరు కోర్టు సిబంది తదితరలు పాల్గొన్నారు.







## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ రాజ కుమార్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి కొల్లాగుంట చెక్ పోస్ట్ వద్ద వాహనా లను ఎస్సై రాజ కుమార్ తనిఖీ నిర్వహించారు. తనిఖీ చేస్తున్న మార్గంలో టాటా ఏసీఈ వాహనంలో ప్రజలు శుభ అశుభకార్యా లకు అధిక సంఖ్యలో వెళ్ల డం గమనించి వాహనం తనిఖీ చేశారు. ఈ వాహ నంలో ఎక్కువ మందిని వాహనంలో ఎక్కించుకొని వెళ్తుండగా ఈవిధంగా వెళ్లడం ద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, కావున ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో గాని ప్రయాణించాలని డ్రైవర్‌కు ఎస్ఐ సూచించారు. ఇటువంటిది పునరావతం కాకుండా చూసుకోవాలని డ్రైవర్ని హెచ్చరిం చారు. ఆ వాహనాలు వెళ్తున్న ప్రయాణికులను దింపి ఆర్టీసీ బస్సులో ఎక్కించారు. వీరు వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## సుజుకి షోరూం విజయ దశమి ఆఫర్స్‌ను సద్వినియోగం చేసుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సుజుకి షోరూంలో విజయదశమి శుభ సందర్భంగా సుజుకి యాక్సెస్ 125 టు వీలర్‌పై స్క్రాచ్ కార్డ్, లక్కీ డ్రా ఆఫర్ ద్వారా శుక్ర వారం టూ వీలర్స్‌ని సిపిఐ పార్టీ నియోజక వర్గ కార్యదర్శి జనమాల గురవయ్య చేతులు మీదగా కస్టమర్స్‌కి అందించడం జరి గింది. ఈ ఆఫర్స్ ఈనెల పూర్తి వరకు ఉంటుందని కస్టమర్స్ సద్వినియోగం చేసుకోవాలని సుజుకి యాజమాన్యం ప్రోప్రైటర్ పాడేటి రవి నియోజకవర్గ ప్రజలను కోరారు.



## విద్వాన్ సింగరాజు శత జయంతి

**తిరుపతి. రెవెన్యూ, మేజర్‌న్యూస్:** విద్వాన్ సింగరాజు సచ్చిదానంద శత జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బీమాస్ రెసిడెన్సి హొటల్లో సింగ రాజు శిష్య బృందం హాజరు కాగా ఘనంగా జయంతోత్సవాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ తిరుపతి ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భుమన కరుణాకర్ రెడ్డి, విశిష్ట అతిథిగా ఆచార్య జిఎస్సార్ కృష్ణమూర్తి, భారతీయ విద్యాభవన్ డైరెక్టర్ సత్యనారాయణ రాజు, సచ్చిదానందం కుటుంబ సభ్యులు, కుమారులు డాక్టర్ వెంకట కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయ వంతం చేశారు. సింగరాజు ప్రియ శిష్యులు స్టేజిపై వారి చిన్ననాటి రోజుల్లో గురువు సచ్చిదానంద తోటి అనుబంధాన్ని, అనుభవాలను, సభికులతో పంచుకుంటూ గతాన్ని నెమరు వేసుకున్నారు.



## ఘనంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యుత్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ,సైన్స్ అండ్ టెక్నాలజీ, భూగర్భ గనుల శాఖ మాజీ మంత్రి, ప్రస్తుత పుంగనూరు శాసన సభ్యులు, అన్నమయ్య జిల్లా, చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలను కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుప్పం మున్సిపాలిటీ వైస్సార్సీపీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్, వివిధ చైర్మన్లు, స్టేట్ డైరెక్టర్లు, మున్సిపాలిటీ అధికార ప్రతినిధి, మరియు కోకన్వీనర్, ఎక్స్ ఎంపీటీసీ, యూత్ లీడర్లు, వివిధ హొదాలో ఉన్న నాయకులు, సీనియర్ లీడర్లు, కార్యకర్తలు అందరు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని క్రీడారంగంలో రాణిస్తున్న శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థులు సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ముందుగా ప్రతి ఒక్క విద్యార్థినికి అంతర్జాతీయ బాలికా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమా బాల్‌బ్యాట్మెంట్ క్రీడాకారిని మాట్లాడుతూ తనకు చిన్నప్పటినుంచే క్రీడలపై ఆసక్తి ఉండడంతో క్రీడారంగంలో రాణించాలనే దృఢ సంకల్పంతో తాను శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం మొదటి సంవ త్సరంలో చేరిన వెంటనే ఈపాఠశాలలో అత్యంత ప్రసిద్ధి చెందిన బాల్ బ్యాట్మిన్ క్రీడలలో తనను తమ పిటి ఉపాధ్యాయులు ప్రోత్స హించడంతో తాను బాల్ బ్యాట్మె ంటన్ క్రీడల్లో బాగా రాణించి రాష్ట్రస్థాయిలో గెలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యానని, ఇలా తనలోని క్రీడను తానే గుర్తించు కొని నేడు జాతీయస్థాయికి ఎదగ డం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కవిద్యార్థిని తనలో ఉన్న ప్రతిభ ను గుర్తించి దాన్ని మెరుగుపర చుకొని జీవితంలో ఉన్నత శిఖరా లను అధిరోహించాలన్నారు. స్వప్న బాల్‌బ్యాట్మెం టన్ క్రీడాకారిణి మాట్లాడుతూ తాను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళా శాలలో మూడవ సంవత్సరం బికాం చదువుతున్నానని, తనకు క్రీడలపట్ల ఆసక్తి ఉండడంతో, ఈ కళాశాలలోని క్రీడ ఉపాధ్యాయు లు తనను బాల్ బ్యాట్ మెన్ క్రీడలలో రాణించే విధంగా తర్ఫీదు ఇచ్చారని. తాను నేషనల్ లెవెల్ కూడా బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో పాల్గొని క్రీడలు ఆడాలని, తనలాగే తన సోదరీమణులు తన తోటి విద్యార్థినిలు వారి వారి ప్రతిభను గుర్తింపు తెచ్చుకునే విధంగా ఏదో ఒక రంగంలో ప్రతిభను కనబరిచి, వారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరింది.




## మద్యం అమ్మకాలకు 240 దరఖాస్తులు

### ఎక్సైజ్ సీఐ లావణ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖా డివిజన్ పరిధిలో మొత్తం 30 మద్యం దుకాణాలకు గాను 240 దరఖాస్తులు వచ్చినట్లు ఆ శాఖా సీఐ లావణ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తద్వారా రూ.4.80 కోట్ల నగదు డిపాజిట్ అయినట్లు వెల్లడించారు. శ్రీకాళహస్తి పట్టణం, గ్రామీణంలో 12 షాపు లకు 83 దరఖాస్తులు, బుచ్చి నాయుడు కండ్రిగలో 5 షాపులకు 57, కేవీబీపురంలో 3 షాపులకు 49, తొట్టంబేడులో 3 షాపులకు 15, ఏర్పేడులో 7 షాపులకు గాను 36 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. మద్యం టెండర్ల దరఖాస్తుకు ఈ నెల 11వతేదీ ఆఖరు కాగా, 14 నలక్కీ డ్రా ద్వారా టెండర్లను ఖరారు చేయనున్నారు అని తెలిపారు.

## పట్టణంలో టపాకాయలు దుకాణాలకు అనుమతివ్వద్దు

### ఆర్డీఓకు వామపక్ష విద్యార్థి సంఘాలు వినతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో టపాకాయలు అంగళ్ళు పర్మిషన్ ఇవ్వద్దంటూ ఆర్డీవోకి శ్రీకాళహస్తి వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు నాయకులు వినత పత్రం ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణంలో రానున్న దీపావళి పండుగ నిమిత్తం టపాకాయలు అమ్మటానికి వ్యాపారులు సంసిద్ధమవుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో పర్మిషన్ ఇవ్వద్దని ఆర్డిఓకి తెలి పారు. ప్రస్తుతం టపాకాయలు విక్రయించే ప్రాంతంలో శ్రీకాళహస్తి కళాశాల చుట్టూ 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి. ఎస్సీ. ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్, ఎంజీఎం స్కూలు కాలేజీ. అన్న క్యాంటీన్ కరెంట్ సబ్‌స్టేషన్, ఆర్టిసి బస్టాండ్‌లు ఉన్నవి పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే కోట్ల రూపాయలు ప్రభుత్వ, ప్రజాధనం నష్టపోయేటటువంటి అవకాశం ఉంది ఇది తెలిసి కూడా పర్మిషన్లు ఇస్తున్న ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు అదేవిధంగా ప్రజల ప్రాణ నష్టం జరిగే ప్రమాదముందని ఈ విషయం అధికారులకు తెలిసి కూడా వ్యాపారులు ఇచ్చే లంచాలకి తలవంచి పర్మిషన్లు ఇస్తున్నారు. విద్యార్థులు ప్రజలురక్షణ దృష్టిలో ఉంచుకొని టపాకాయలు అంగళ్ల కు జూనియర్ కళాశాలలో పర్మిషన్ ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు పట్టణానికి సమీపంలో ఉన్న ఎస్‌విఏ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో టపాసులు నమ్ముకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని తెలిపారు దీనికి ఆర్డిఓ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కత్తి రవి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి ముని చందు పిడిఎస్‌యు నియోజకవర్గం కార్యదర్శి జాకీర్. అభి, సతీష్, విష్ణు, సల్మాన్‌లు పాల్గొన్నారు.

